అమ్మ దొంగా నిన్ను చూడకుంటే .. నాకు బెంగా .. || 2 ||

కొంగట్టుకు తిరుగుతూ ఏవో ప్రశ్నలడుగుతూ ఊ .. ఊ .. ఉ ..

నా కొంగట్టుకు తిరుగుతూ ఏవో ప్రశ్నలడుగుతూ

కల కలమని నవ్వుతూ కాలం గడిపే నిన్ను ... చూడకుంటే .. నాకు బెంగా ... || అమ్మ దొంగా ||

కథ చెప్పే దాకా కంట నిదుర రాకా ... కథ చెప్పే దాకా నీవు నిదుర బోకా ...

కథ చెప్పే దాకా నన్ను కదలనీక .... మాట తోచనీక ... మూతి ముడిచి చూసేవు ... || అమ్మ దొంగా ||

ఎపుడో ఒక అయ్య నిన్నెగరేసుకు పోతె ... నిలువలేక నా మనసు నీ వైపే లాగితే ...

ఎపుడో ఒక అయ్య నిన్నెగరేసుకు పోతె ... నిలువలేక నా మనసు నీ వైపే లాగితే ...

గువ్వ ఎగిరి పోయినా గూడు నిదుర పోవునా ... || 2 || || అమ్మ దొంగా ||

నవ్వితే నీ కళ్ళు ముత్యాలు రాలు ... ఆ నవ్వే నిను వీడక ఉంటే అది చాలు ...

నవ్వితే నీ కళ్ళు ముత్యాలు రాలు ... ఆ నవ్వే నిను వీడక ఉంటే పది వేలు ..

కలతలూ కష్టాలు నీ దరికి రాకా కలకాలము నీ బ్రతుకు కలల దారి నడవాలి

కలతలూ కష్టాలు నీ దరికీ రాకా కలకాలము నీ బ్రతుకు కలల దారి నడవాలి ... || అమ్మ దొంగా ||

www.teluguyrics.org



Contributed By: Sadhu Mahender